క్లుప్తంగా

నేడు ప్రవేశ పరీక్ష

మొగుళ్లపల్లి: గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కోసం నేడు(ఆదివారం) నిర్వహించనున్న పరీక్షకు కొర్కిశాల గ్రామంలోని మోడల్ స్కూల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని, పరీక్ష ప్రారంభించిన తర్వాత పరీక్షా హాల్‌లోకి అనుమతి లేదని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్‌ను ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని వెంట తీసుకొనిరావాలని సూచించారు. విధిగా మాస్కు ధరించాలన్నారు. పరీక్షా కేంద్రానికి పరకాల నుంచి ఉదయం 8.30 గంటలకు, 9 గంటలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.

'సమ్మెను నిర్వీర్యం చేసేందుకు కుట్ర'

కాళేశ్వరం: విద్యుత్ సంస్థల్లో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ఈనెల 25 నుంచి సమ్మెకు పిలుపు విద్యుత్ ఉగ్యోగులు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో సమ్మెకు ముందస్తుగా విద్యుత్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేస్తు నీరుగార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మహదేవపూర్ మండలం సూరారంకు చెందిన తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల ఎంప్లాయీస్ యూనియన్ కార్యనిర్వహణ కార్యదర్శి నాగుల తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వాన్ని నిర్బంధం చేసిన సమ్మె యథావిధిగా తమ డిమాండ్ల సాధన కోసం కొనసాగుతుందని తెలిపారు. సమ్మెకు జూనియర్ లైన్‌మేన్స్, ఆన్‌మ్యాన్ గ్యాంగ్ కార్మికులు, ఆర్టిజన్స్ అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దరఖాస్తు చేసుకోవాలి

కాటారం: పాలిటెక్నిక్‌లో 2023–24 విద్యాసంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించనున్న పాలిసెట్ కోసం దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 24తో ముగియనున్నట్లు కాటారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మే 17న పాలిసెట్ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రవేశపరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా మెకానికల్, డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాలు ఉన్నట్లు ప్రతి విభాగంలో 60 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థులు త్వరగా ఉద్యోగాలు సాధించవచ్చని మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వాహనాల తనిఖీ



మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి ప్రధాన కూడలి వద్ద ఎస్సై సుధాకర్ శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. కాటారం నుంచి మేడారం వెళ్లే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన పత్రాలను పరిశీలించి అనుమానితులతో మాట్లాడి వదిలేశారు. ఎస్సై వెంట సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

టేకుమట్ల(రేగొండ): ఫిట్స్‌తో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలోని కనిపర్తిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కనిపర్తి గ్రామానికి చెందిన కేతిరి సారయ్య (80) అనే వృద్ధుడు గత మూడు రోజుల క్రితం ఫిట్స్ రాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్సనందించారు. కాగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. కాగా సారయ్య బంధువు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు కాగా టీబీ వ్యాధితో బాధపడుతూ ఇద్దరు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు.

పురుగుల మందు తాగి..

మహాముత్తారం: జీవితంపై విరక్తిచెంది పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోలంపల్లికి చెందిన రియాజ్‌బేగ్ (33) అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుంచి మద్యానికి బానిసయ్యాడు. రెండు రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు మహదేవాపూర్ పభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలిచారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇలియాస్‌బేగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మహేందర్ తెలిపారు.



భూపాలపల్లి రూరల్: ఈదుముబారక్ తెలుపుతున్న గండ్ర



భూపాలపల్లి రూరల్: ప్రార్థన చేస్తున్న ముస్లింలు



మహదేవపూర్: ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు, నాయకులు

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

జిల్లా వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గా వద్ద ఈదుల్‌ఫితర్ నమాజ్ ప్రార్థనలు చేశారు. నెల రోజులుగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస కఠిన దీక్షలు చేశారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి ఈద్గాలో మత పెద్ద బోధనలు పాటిస్తు ఈదుల్ ఫితర్ నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ ఆలింగనాలు చేస్తు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



కాళేశ్వరం: రంజాన్ వేడుకల్లో ముస్లింలు



చిట్యాలలో..



టేకుమట్లలో..



వెలిశాలలో..



కాటారం: ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న శ్రీనుబాబు



మొగుళ్లపల్లిలో..



మొగుళ్లపల్లి: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కాళేశ్వరంలోని ఈద్గా వద్ద..



మహాముత్తారం: నర్సింగాపూర్ మసీదు వద్ద..



మహదేవపూర్: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పుట్టమధు



మొగుళ్లపల్లిలో..

కూలీల ట్రాక్టర్ బోల్తా..

- ఆరుగురికి తీవ్ర గాయాలు, ఏడుగురికి స్వల్పగాయాలు

చిట్యాల: కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురికి తీవ్ర గాయాలు, ఏడుగురికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని బావుసింగ్‌పల్లి–ముచినిపర్తి గ్రామాల మధ్య శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు.. భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి, కాశింపల్లి గ్రామాలకు చెందిన 36 మంది కూలీలు ఉదయం 6గంటలకే మిరపకాయాలు ఏరడానికి వెళ్లారు. మధ్యాహ్నం పని అనంతరం తిరుగుప్రయాణంలో బావుసింగ్‌పల్లి–ముచినిపర్తి గ్రామాల మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టినట్లు తెలిపారు. అందులో ఆరుగురు కూలీలు పి.సిద్దు, టి.సరస్వతి, ఎ.సరోజన, సుజాత, కె.వినోద, జి.సంధ్యాలకు కాళ్లు, వెన్నపూక బొక్కలు విరిగి తీవ్ర గాయాలపాయ్యారు. అలాగే మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక సివిల్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మేరుగైన వైద్యం కోసం తీవ్ర గాయాలైన ఆరుగురిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా, డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మిగతా ఏడుగురు స్థానిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుని జిల్లా కేంద్రానికి తరలించారు.



బోల్తాపడిన ట్రాక్టర్

ఈద్గా ప్రారంభం



ఈద్గాను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్నట్లు జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని నైన్‌పాక గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈద్గాను ఆయన అనంతరం ఈద్గా ఆవరణలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మత పెద్దలు వేడుకలను ఏర్పాటు చేయగా జెడ్పీటీసీ ప్రార్థనలు చేశారు. ఆ అల్లా అనుగ్రహంతో మండల ప్రజలు కోరిన కోరికలు తీర్చాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరి, సోదరులకు హృదయ పూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని అందజేసిన కానుకలను(దుస్తులు) అందించారు. హిందు, ముస్లింలు అన్నదమ్ముళ్ల కలిమెలిసి ఉండాలని కోరారు. ఎంపీటీసీ కట్టెకోళ్ల రమేష్, క్రీడా రత్న ఎండీ రబ్బానీ, రాజ్ మహమ్మద్, ఫక్రుద్దిన్, సిరాజ్, రఫీ, అంకుషవలి, జిలానీ, సందాన్, శ్రీశైలం పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఛేదింపు

కాటారం: ఓ ఉపాధ్యాయుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గంటల వ్యవధిలో పట్టుకొని తమ చాకచక్యతను చాటుకున్నారు కాటారం పోలీసులు. పోలీస్‌శాఖ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చిన సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ సహాయంతో మిస్సింగ్ అయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి జిల్లాలోనే మొదటగా రికవరీ చేసిన ఘనత కాటారం పోలీసులు దక్కించుకున్నారు. కాగా, జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం బాధితుడికి సెల్‌ఫోన్ అందజేశారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రాకేశ్ కాటారంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. శుక్రవారం సొంత పనులపై గోదావరిఖని వెళ్తుండగా మార్గం మధ్యలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు రాకేశ్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ పోర్టల్‌లో తన మొబైల్‌కు సంబంధించిన వివరాలు పొందుపర్చాడు. దీంతో కాటారం పోలీసులు అతి తక్కువ సమయంలో సదరు ఉపాధ్యాయుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేశారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తక్కువ సమయంలో పట్టుకున్న కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ రంజిత్‌రావు, ఎస్సై శ్రీనివాస్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్‌లైయితే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించి పోలీస్ శాఖ ద్వారా అతిత్వరగా సెల్‌ఫోన్‌ను పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ సాంకేతిక సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాసులు, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్‌రావు, ఎస్సై శ్రీనివాస్, ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్పీ సురేందర్‌రెడ్డి

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ధర్మారావు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మోటే ధర్మారావు అన్నారు. శనివారం మండల కేంద్రలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ (రిఫ్రిజిరేటర్)ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు దాహార్తి తీర్చుకోవడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఐటీడీఏ ముట్టడి కరపత్రాల ఆవిష్కరణ

వెంకటాపురం(కె): ఈ నెల 24 న భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అట్లూరి రఘురామ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మట్టి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు. గిరిజన మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన భద్రాచలం ఐటీడీఏ ముట్టడి కార్యాక్రమాన్ని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐటీడీఏ ముట్టడి కరపత్రాలను ఆవిష్కరించారు. హేమ సుందర్, ఈశ్వరావు, రాజశేఖర్ ఉన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

టేకుమట్లలో వర్షం

టేకుమట్ల: మండలంలో శనివారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఇప్పుడే వరిపంటల కోతలు ప్రారంభం కాగా ధాన్యాన్ని ఆరబెట్టడంలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మిర్చి రైతులు సైతం మిరప వరుగును కల్లాల్లోనే ఆరబెట్టడంతో వర్షాలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గత నెల 19 నుంచి 22 వరకు అకాల రాళ్ల వర్షం కురువగా సరిగ్గా నెల రోజుల వ్యవధిలో మళ్లీ కురువడంతో వేసవిలో నెలకో వర్షం కురుస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రశ్నించే వారిపై కేసులు సరికాదు

భూపాలపల్లి రూరల్: సమస్యలను ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామం మీదుగా నూతనంగా వేస్తున్న తారు రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కొంపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రహదారి నిర్మాణం నాణ్యత లేకుండా చేపట్టారని, నాణ్యతపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ కొంపల్లి అధ్యక్షుడు మద్రి కృష్ణమూర్తితోపాటు మరికొంత మందిని అక్రమంగా అరెస్టు చేయడంపై ఆయన మండిపడ్డారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంపల్లి గ్రామంలోని చిన్న దామెర పోలుకమ్మ చెరువుల నుంచి అక్రమంగా మొరం తరలిస్తుంటే అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన తప్పా అని ప్రశ్నించారు. రోడ్డు పనులు నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రశ్నించే గొంతుకలపై స్థానిక ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టించడం మానుకోవాలన్నారు. టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, సీనియర్ నాయకులు రాంనేని రవీందర్, అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు పిప్పాల రాజేందర్, మహేందర్, రంజిత్ శ్రీనివాస్, చరణ్ రమేష్, రాజిరెడ్డి, సుదర్శన్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



కొంపెల్లి రోడ్డును పరిశీలిస్తున్న గండ్ర సత్యనారాయణరావు

బియ్యం అందజేత

వెంకటాపురం(ఎం): మండలంలోని నర్సింగాపురానికి చెందిన ఉడుత కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని శనివారం బీజేపీ నాయకులు పరామర్శించి చేయూతనందించారు. పార్టీ తరపున 50 కిలోల బియ్యాన్ని, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర నాయకుడు రాజునాయక్ మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కొమురయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు